VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 83
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
మంగళవారం 5 ఆగష్టు 2025



# శ్రీనివాస కళ్యాణం








**గుంటూరు,కలంకౌంటర్ :** గుంటూరు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పరమ పూజ్య శ్రీ శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ 22వ చాతుర్మాస్య దీక్ష సందర్భముగా శ్రీనివాస కళ్యాణం పుష్పయాగం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆధ్యాత్మిక ప్రవచనకర్త డాక్టర్ అనంతలక్ష్మి అమ్మ ప్రవచనామృతాన్ని భక్తులకి అందించారు.

# హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం

### - ప్రమాణం చేయించిన ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్




**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఆయనచే రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. అదనపు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగేలా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీ చేసిన ఆదేశాల మేరకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ సమక్షంలో ఆయన ఈ బాధ్యతలు చేపట్టారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఏపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఏపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన పథకానికి 5 లక్షల విరాళం ఇచ్చిన పోరంకి భక్తులు



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన పథకానికి పోరంకి కి చెందిన భక్తులు ఐదు లక్షల విరాళాన్ని అందజేశారు. పెనమలూరు మండలంలోని పోరంకి కి చెందిన పోతార్లంక దేవకీ నందన ప్రసాద్, శివకుమారి దంపతులు నిత్య అన్నదాన పథకానికి ఐదు లక్షల విరాళాన్ని సోమవారం డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావుకు అందజేశారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో నిత్యం నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి ఐదు లక్షల విరాళాన్ని అందజేసిన దేవకీ నందన ప్రసాద్, శివకుమారి దంపతులను ఆలయ మర్యాదలతో సూపర్నెండెంట్ అచ్యుత మధుసూదనరావు ఆలయ మర్యాదలతో సత్కరించారు.

## సమస్యలను చట్టపరిధిలో తక్షణమే పరిష్కరించాలి - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




**విజయనగరం,కలంకౌంటర్ :** విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 32 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 15, కుటుంబ కలహాలకు సంబంధించినవి 2, మోసాలకు పాల్పడినట్లు 1, ఇతర అంశాలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లాపోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్బి సిఐ బి.సుధాకర్, ఎస్ఐ రాజేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోం - జిల్లా ఎస్పీ తుషార్ డూడి




**బాపట్ల,కలంకౌంటర్ :** అర్జీదారుల సమస్యలు నిర్ణిత గడువులోపు చట్టపరిధిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకున్నారు. వారి సమస్యలు విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి, అర్జీలను చట్టపరిధిలో త్వరితగతిన విచారించి నిర్ణిత గడువులోపు సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ అదికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. జిల్లా ప్రజలు స్వేచ్ఛగా తమ సమస్యలు విన్నవించుకోవచ్చునని తెలిపారు. అందజేసిన రాతపూర్వక అర్జీలను సంబంధిత పోలీస్ అధికారులకు పంపి త్వరితగతిన చట్టపరిదిలో విచారణ జరిపించి, బాదితుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను చట్ట పరిదిలో త్వరితగతిన విచారించి నిర్ణిత గడువులోపు సమస్య పరిష్కారం చూపని యెడల సంబంధిత పోలీస్ అదికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పోలీస్ అదికారులను హెచ్చరించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి 67 మంది అర్జీదారులు తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ వైద్యం

### • ఆస్పత్రి అభివృద్ధి చేయడానికి దాతలు ముందుకు రావాలి • రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్



**పాలసముద్రం, కలంకౌంటర్ :** రాష్ట్రంలో కార్పొరేట్ ఆసుపత్రులు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు పేదలకు అందించాలని, ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యేతోకలిసిమంత్రివర్యులు పాల్గొన్నారు, పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్గ్రేడ్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు అనంతరంభారతదేశంలోని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలలో ఒకటైన హిందూస్తాన్ కోకా-కోలా బేవరేజెస్ (హెచ్‌సిసిబి), ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరులో తమ సమగ్ర సీఎస్ఆర్ కార్యక్రమం ప్రాజెక్ట్ షైన్ కింద హెచ్‌సిసిబి కార్యక్రమాలలో భాగంగా వర్చువల్ విధానంలో మంత్రివర్యులు చేతుల మీదుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చౌడేపల్లె, శాంతిపురం, తవణంపల్లె, పాలసముద్రం, బుగ్గ అగ్రహారం మరియు బైరెడ్డిపల్లె గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుంది. పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రి ఆవరణలో జరిగిన సమావేశంనందు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోమంత్రివర్యులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే థామస్, కోకో కోలా కంపెనీ ప్రతినిధిహిమాన్షు ప్రియదర్శన్, శివారెడ్డి, ఆర్డిఓ అనుపమ, డాక్టర్ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 ఆర్థిక సంఘం నిధులతో 3500 విలేజ్ లెవెల్ హెల్త్ క్లినిక్లు పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు సుమారు1095 కోట్ల రూపాయలు నిధులు పనులు చేపట్టడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు త్వరలో టెండర్ పక్రియ పూర్తి చేసి నిర్మాణం పనులు వేగవంత చేయడం జరుగుతుందని తెలిపారు ఆంధ్రప్రదేశ్‌లో సమాజ అభివృద్ధికి పూర్తి నిబద్ధతను చూపుతున్న హిందూస్తాన్ కోకా-కోలా బేవరేజెస్‌ను నేను అభినందిస్తున్నాను. ఆరోగ్య సంరక్షణ సదుపాయాల లభ్యత , పారిశుధ్యం , నైపుణ్య అభివృద్ధి వంటి కీలకమైన రంగాలపై వారి దృష్టి నేరుగా స్వావలంబన ఆంధ్రప్రదేశ్ అనే మా ఉమ్మడి లక్ష్యానికి దోహదపడుతుంది. వారి కార్యక్రమాలు గ్రామీణ ఆరోగ్యం, మహిళా సాధికారత , పర్యావరణ అనుకూల వ్యర్థాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంకు అనుగుణంగా ఉన్నాయి . మా ప్రజారోగ్య కేంద్రాలను (పిహెచ్ సి ) ఆధునీకరించటం , స్వచ్ఛమైన తాగునీటిని పొందడం , స్వయం సహాయక బృందాలకు చురుకుగా మద్దతు ఇవ్వడం ద్వారా, హెచ్‌సిసిబి మన ప్రజల శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. ఇటువంటిబలమైనభాగస్వామ్యాలు మన ప్రియమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రభావవంతమైన , దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించడం జరుగుతుందని తెలిపారు, నా నియోజకవర్గంలో ధర్మవరంలో సుమారు 20 పాఠశాలలో వీరి సహకారంతో ఆర్ఓ ప్లాంట్ లు నిర్మించడం జరిగిందని తెలిపారుప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 100 మందులు ఉన్నాయని తెలిపారు, త్వరలో కత్తిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భవన నిర్మాణం పనులు భూ పూజకు శ్రీకరం చుట్టడం జరుగుతుందని తెలిపారు,108,104, గత ప్రభుత్వం నిర్వీరామం చేసిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం,108,104 వాహనాలను పటిష్టం చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించుచున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోని 108 వాహనాలు సిఎంసి ఆసుపత్రి నందు ప్రవేశించుటకు క్యాబినెట్ దృష్టికి తీసుకుని పోయి, అలాగే ఎన్టీఆర్ వైద్య సేవలు కూడా వేలూరు లోని సీఎం ఆసుపత్రి నందు అనుమతి కొరకు క్యాబినెట్ దృష్టికి తీసుకుని పోయి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు, రాబోయే రోజులలో నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు రావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే మానవ వనరుల శాఖామంత్రి శ్రీ లోకేష్ గారు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం మోహన్ కృష్ణ, శివారెడ్డి, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర మంత్రి టీజీ భరత్ జన్మదినోత్సవం సందర్భంగా ఫోటో గ్యాలరీ

















Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com